క్లుప్తంగా

యూరియా కొరతపై మంత్రి తుమ్మలను కలిసిన ఎమ్మెల్యే



మంత్రి తుమ్మలను కలిసి మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : మిర్యాలగూడ నియోజకవర్గంలో యూరియా కొరతను తీర్చాలని కోరుతూ మంగళవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి హైదరాబాద్‌లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును కలిసి విన్నవించారు. మిర్యాలగూడలోని రైతులకు యూరియా త్వరితగతిన అందించాలని కోరారు. మంత్రి స్పందిస్తూ.. రైతులకు కావాల్సిన యూరియాను సమకూర్చుతామని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి హామీ ఇచ్చారు.

జర్నలిస్టు కుటుంబానికి రూ.50 వేల ఆర్థికసాయం



దండ భాస్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నలమోతు సిద్ధార్థ

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన జర్నలిస్టు దండ భాస్కర్ కుటుంబాన్ని మంగళవారం ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నలమోతు సిద్ధార్థ పరామర్శించి రూ.50 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సిద్ధార్థ మాట్లాడుతూ.. భాస్కర్ కుటుంబానికి అండగా ఉంటామని, భాస్కర్ ఇద్దరు కుమార్తెల చదువు, ఉపాధికి భవిష్యత్‌లో మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు, తన సహకారం ఉంటుందని తెలిపారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు పల్లాటి జానకిరెడ్డి, పశ్యా శ్రీనివాస్‌రెడ్డి, రెడబోతు సంతోష్‌రెడ్డి, ఎండీ షోయబ్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, జర్నలిస్టులు ఉన్నారు.

రాజకీయ నేతలతో సమావేశం

అడవిదేవులపల్లి : ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల ఓటరు, పోలింగ్ కేంద్రాల జాబితాలపై మంగళవారం అడవిదేవులపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాతంగి రమేష్ మాట్లాడుతూ.. మండలంలో ఐదు ఎంపీటీసీ, ఒక జెడ్పీటీసీ స్థానం ఉన్నట్లు తెలిపారు. సమావేశంలో వివిధ పార్టీల నాయకులు కూరాకుల చిన రామయ్య, పి.శ్రీనివాస్, జటంగి సైదులు తదితరులు ఉన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి


కొండమల్లేపల్లి : పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ సభ్యుడు జార్జిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కొండమల్లేపల్లిలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యారంగ సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15న హైదరాబద్‌లో జరిగే డిబెట్ కార్యక్రమాన్ని విజయంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో అంజి, శంకర్ పాల్గొన్నారు.

సీపీజెట్‌లో ప్రతిభ


రామగిరి : పీజీ ఎంట్రెన్స్ టెస్ట్‌లో ఎన్జీ కళాశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఫిజిక్స్ సబ్జెక్టులో 11 స్టేట్ ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన కారింగు పూజ 12వ ర్యాంకు, రావుల నాగేశ్వరి–16, రాయంచు తేజశ్రీ–23, గుండెపురి వందన –31వ ర్యాంకు సాధించారు. వీరితోపాటు కళాశాలకు చెందిన నరసింహస్వామి 33వ ర్యాంకు, టి.శరత్–41, మామిళ్ల శ్రీలక్ష్మి–60, టి. అనిత–76, రామ్ తేజ్–98, కె.వేణు–131, అర్జున్–567 ర్యాంకులు సాధించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.సముద్రాల ఉపేందర్ మాట్లాడుతూ విద్యార్థులు స్టేట్ ర్యాంకులు సాధించడం కళాశాలకు గర్వకారణమన్నారు.

గురుకుల విద్యార్థులకు ర్యాంకులు..


నాగార్జునసాగర్ : తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన సీపీజెట్ (కామన్ పోస్టుగ్రాడ్యుయేట్ ఎంట్రెన్స్ టెస్ట్) ఫలితాల్లో మహాత్మా జ్యోతి బాపూలే తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించారు. జియాలజీ విభాగంలో గణేశ్‌కు 5వ ర్యాంకు, మనోహర్‌కు 10వ ర్యాంకు వచ్చాయి. అదేవిధంగా ఫిజిక్స్‌లో రంగకు 223వ ర్యాంకు, హిస్టరీలో రమేశ్‌కు 24వ ర్యాంకు, కెమిస్ట్రీలో రఘుకు 104వ ర్యాంకు, హెచ్‌ఆర్‌ఎమ్‌లో శివకు 174వ ర్యాంకు వచ్చినట్లు ప్రిన్సిపాల్ మాధవిలత తెలిపారు.



గణేష్



మనోహర్



రంగ



రమేశ్

కాళోజీని యువత స్ఫూర్తిగా తీసుకోవాలి



మిర్యాలగూడటౌన్ : కాళోజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



నాగార్జునసాగర్ : బీసీ గురుకులంలో..

మిర్యాలగూడ టౌన్ : ఉద్యమమే తన ఊపిరిగా మలుచుకున్న మానవతావాది కాళోజీ నారాయణరావు అని, యువత కాళోజీని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని కేఎస్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు మలిగిరెడ్డి భీమార్జున్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని కేఎస్‌ఎం డిగ్రీ ప్రభుత్వ కళాశాలలో కాళోజీ నారాయణరావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో..

పట్టణంలోని ఎస్‌ఎస్‌పీ క్యాంపులో గల గ్రంథాలయంలో మంగళవారం ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి రిటైర్డు ఉపాధ్యాయుడు, సాహితీవేత్త కస్తూరి ప్రభాకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది సుధాకర్, శ్రీను, సునిల్, అనిల్, అరవింద్, ప్రమోద్, ప్రవీణ్, వినోద్, సంజయ్, చంద్రశేఖర్, సంపత్, సతీష్, కోటేష్, మహేష్, లక్ష్మణ్, సంధ్య, స్వప్న, మమత, శ్రీవల్లి పాల్గొన్నారు.

ప్రభుత్వ బాలికల పాఠశాలలో..

పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రజాకవి కాళోజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో..

మిర్యాలగూడ తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం కాళోజీ నారాయణరావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి తహసీల్దార్ సురేష్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రజనీకాంత్, సీనియర్ అసిస్టెంట్ మతీన్, ఆర్‌ఐలు ఠాగూర్ రామకృష్ణ, కృష్ణయ్య, గ్రామ పరిపాలన అధికారులు,పాల్గొన్నారు.

రవీంద్రభారతి పాఠశాలలో..

పట్టణంలోని చిల్లాపురం రోడ్డులో గల రవీంద్ర భారతి హైస్కూల్‌లో మంగళవారం కాళోజీ నారాయణరావు జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రమాదేవి, బీసీ సంఘం నేతలు మురళియాదవ్, జయరాజు, ఉపాధ్యాయులు రవి, కోటేశ్వర్‌రావు



మిర్యాలగూడటౌన్ : కేఎస్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

ఆసీస్, వెంకట్‌రెడ్డి, స్వరాజ్యం, విజయలక్ష్మి, లలిత, అనిత, జ్యోతి, సరిత, సుమతి ఉన్నారు.

ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం

మిర్యాలగూడ : ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని మంగళవారం మిర్యాలగూడ మండలంలోని జప్తీవీరప్పగూడెంలో గల ప్రభుత్వ పాఠశాల, పట్టణంలోని బకల్‌వాడీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు బొలిశెట్టి భిక్షపతి, కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు మాధవి, కర్నాటి శ్రీనివాస్, శేఖర్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, నీలిమా, నల్లమేకల వెంకయ్య, మక్లా, రహీం, యాదగిరిరెడ్డి, దేవి, బాలు, సునీత, గుడిపాటి కోటయ్య, జగదీశ్వర్‌రెడ్డి, మాధవి, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రకళ, విద్యార్థులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని మంగళవారం స్థానిక బీసీ గురుకుల విద్యాలయంలో తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రవికుమార్ పాఠశాలలో కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కాళోజీ చిత్రపటానికి ప్రిన్సిపాల్ మాధవిలత పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

నిడమనూరు : ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా తహసీల్దార్ జంగాల కృష్ణయ్య, రెవెన్యూ ఉద్యోగులు మంగళవారం కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాళోజీ తన కవితలు, రచనలతో జాతిని జాగృతం



మిర్యాలగూడటౌన్ తహసీల్దార్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఉద్యోగులు, సిబ్బంది

చేశారని తహసీల్దారు కొనియడారు. తహసీల్దారు కార్యాలయంలో ఆర్‌ఐలు శ్యామ్, డీటీ మల్లిఖార్జున్, శశి, మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో బోనగిరి రవేష్, రాధాకృష్ణ, శశాంక తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : తెలంగాణ యాస, భాష కోసం విశేషంగా కృషి చేసిన మహాకవి కాళోజీ నారాయణరావు అని తిరుమలగిరి జిల్లా పరిషత్ పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం అమృతయ్య అన్నారు. కాళోజీ జయంతిని పురస్కరించుకొని మంగళవారం పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. తెలంగాణకు కాళోజీ అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. తన రచనల ద్వారా ప్రజలను చైతన్యపరచినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరోజినిదేవి, గొసియా, వినయ్‌కుమార్, డాక్టర్ మేరావత్ భాను, లక్ష్మీరాం, అనితదేవి, సాయిబాబా, సత్యనారాయణ, రాములు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

డిండి: మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో మంగళవారం కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ సదానందం, అజయ్, శివాజీ, సురేష్ పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహించారు. కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రవీణ్,శంకర్ పాల్గొన్నారు.



తిరుమలగిరి : కాళోజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



డిండి: ఎంపీడీఓ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న అధికారులు

రైతులకు యూరియా కష్టాలు ఇంకెన్నాళ్లు ?



యూరియా కోసం క్యూలైన్‌లో నిల్చున్న రైతులతో మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : రైతులకు యూరియా అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రైతులు ఇంకెన్నాళ్లు యూరియా కోసం కష్టాలు పడాలని రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం మిర్యాలగూడలో యూరియా కోసం వచ్చి క్యూలైన్‌లో నిల్చున్న ఆయన రైతులతో మాట్లాడి ఇబ్బందులు తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం స్పందించి యుద్ధప్రాతిపదికన రాష్ట్రానికి యూరియా అందించాలని కోరారు. కార్యక్రమంలో రైతులు అప్పనబోయిన వెంకటయ్య, వస్కుల రవి, రామకృష్ణ, పురుషోత్తం, రాములు, మట్టయ్య, ఆంజనేయులు, ప్రశాంత్, నర్సయ్య, రామలింగయ్య, లక్ష్మి, లక్ష్మమ్మ, యశోద తదితరులు ఉన్నారు.

ఉత్తమ అవార్డు గ్రహీతలకు సన్మానం



గుర్రంపోడు : సన్మానం పొందిన ఉపాధ్యాయులు



పెద్దవూర : వెల్మగూడెం ఉన్నత పాఠశాల హిందీ పండిట్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

పెద్దవూర : జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న హిందీ పండిట్ వడ్లపల్లి శకుంతలను వెల్మగూడెం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, తోటి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు మాట్లాడారు. విద్యారంగానికి ఆమె అందించిన సేవలు, అంకితభావాన్ని కొనియాడారు.ఈ సన్మాన కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి, హిమవంతరెడ్డి, వసంతకుమార్, రామంజిరెడ్డి, సమత, వెంకటయ్య, హరీష్ పాల్గొన్నారు.

గుర్రంపోడు : మండల స్థాయిలో ఎంపిక చేసిన ఉత్తమ ఉపాధ్యాయులను మంగళవారం ఘనంగా సన్మానించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన బొల్లు వెంకట్‌రెడ్డి, యాస్మిన్ తబ్బస్, తోట త్రివేణి, వి.లక్ష్మి, కె.నరేందర్‌రెడ్డి, స్వర్ణలత, అలివేలు, ఆండాలు, హెబ్సిబా, సులోచన, స్వర్ణకుమారి, పన్నాల గోపాల్, సీఆర్పీ మామిడి యాదయ్యలను పూలమాలలు, శాలువాలు, మెమొంటోలతో సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ పి.శ్రీనివాస్, ఎంపీడీవో విజయ భాస్కర్, ఎంఈవో నోముల యాదగిరి, కాంప్లెక్స్ హెచ్‌ఎం విజయలక్ష్మి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎండీ గౌస్‌మొయినుద్దీన్, వి.మధుసూదన్‌రెడ్డి, కోదాటి మధుసూదన్, పి.సైదయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన 100రోజుల ప్రణాళిక

నల్లగొండ టూటౌన్ : రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీల్లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వంద రోజుల ప్రత్యేక ప్రణాళిక కార్యక్రమం మంగళవారం ముగిసింది. చివరి రోజు నీలగిరి పట్టణంలోని పలు కాలనీల్లో మున్సిపల్ అధికారులు శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ వంద రోజుల కార్యక్రమంలో శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. మురుగు కాల్వల్లో పూడిక తొలగించామని, వన మహోత్సం కింద మొక్కలు నాటినట్లు పేర్కొన్నారు. పలు కాలనీల్లో అనుమతి లేని భవనాలను గుర్తించామని, అసైన్‌మెంట్ యాప్‌లో వివరాలు పొందుపరిచామన్నారు. ట్రేడ్ లైసెన్స్, కుళాయిలను గుర్తించి క్రమబద్ధీకరించామన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు గడ్డం శ్రీనివాస్, నంద్యాల ప్రదీప్‌రెడ్డి పాల్గొన్నారు.

13న నిడమనూరు కోర్టులో లోక్ అదాలత్

నిడమనూరు : లోక్ అదాలత్‌లో రాజీకి అవకాశం ఉన్న కేసుల్లో రాజీ చేసుకోవాలని ఎస్‌ఐ ఉప్పు సురేష్ సూచించారు. ఈ నెల 13న నిడమనూరు కోర్టు ఆవరణలో లోక్ అదాలత్ నిర్వహిస్తున్నందున అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజీ కేసుల కోసం కోర్టు డ్యూటీ ఆఫీసర్ నవీన్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

సీతారాం ఏచూరి ఆశయాలను సాధించాలి

- సెమినార్‌లో ఎస్‌ఎఫ్‌ఐ, డీవైఎఫ్‌ఐ నాయకులు

మిర్యాలగూడ అర్బన్: ఎస్‌ఎఫ్‌ఐ అఖిల భారత మాజీ అధ్యక్షుడు సీతారాం ఏచూరి ఆశయాలను సాధించాలని ఎస్‌ఎఫ్‌ఐ కేంద్ర కమిటీ సభ్యుడు ఖమ్మంపాటి శంకర్, డీవైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు ముడావత్ రవినాయక్ అన్నారు. మంగళవారం సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 'తెలంగాణ సాయుధ పోరాటం వాస్తవాలు – వక్రీకరణలు' అంశంపై ఏర్పాటు చేసిన సెమినార్‌లో వారు పాల్గొని మాట్లాడారు. నాటి పోరాట యోధుల వారసత్వాన్ని కొనసాగించడం కోసం అన్ని విద్యా సంస్థల్లో 17వ తేదీ వరకు నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సెమినార్లు నిర్వహించి నాటి



సెమినార్‌లో మాట్లాడుతున్న డీవైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు రవినాయక్

చరిత్రను విద్యార్థులకు తెలియ చేస్తామన్నారు. కమ్యూనిస్టుల త్యాగాలను, చరిత్రను వక్రీకరించడం కోసం చేసే ప్రయత్నాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు జగన్‌నాయక్, కుర్ర సైదానాయక్, నాయకులు నాగేశ్వర్‌రావు, పతాని శ్రీను, మోహన్, బన్నీ, శంకర్, కిరణ్ పాల్గొన్నారు.

మ్యాన్‌హోళ్లకు మరమ్మతులు

సాక్షి ఎఫెక్ట్..

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని ఇస్లాంపురంతో పాటు పలు ప్రాంతాల్లో మ్యాన్‌హోళ్ల నోళ్లు తెరుచుకొని ప్రమాదకరంగా ఉండటంతో సాక్షి పత్రికలో ఈనెల 8వ తేదీన 'ప్రమాదకరంగా మ్యాన్ హోళ్లు'అనే శీర్షికతో ప్రచురించిన కథనానికి స్పందించిన మున్సిపల్ అధికారులు మంగళవారం మ్యాన్‌హోల్‌లకు మరమ్మతులు చేపట్టారు. మ్యాన్‌హోళ్ల సమస్యపై కథనం ప్రచురించి సమస్య పరిష్కారమయ్యేలా చేసిన సాక్షికి ఈ సందర్భంగా కాలనీవాసులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేసిన దృశ్యం

విద్యార్థులు క్రీడలపై మక్కువ పెంచుకోవాలి

- డీఎస్పీ రాజశేఖర్‌రాజు

మిర్యాలగూడ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై మక్కువ పెంచుకోవాలని డీఎస్పీ రాజశేఖర్ రాజు అన్నారు. మంగళవారం మండలంలోని అవంతీపురం గురుకుల పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మిర్యాలగూడ నియోజకవర్గ స్థాయి పాఠశాలల క్రీడలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు క్రీడలను జీవితంలో ఒక భాగం చేసుకోవాలన్నారు. క్రీడలతో జీవితంలో క్రమశిక్షణ అలవడుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు దగ్గుపాటి విమల, తహసీల్దార్ సురేష్, ఎంఈఓ లావూరి బాలు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, హెచ్‌ఎం వెంకట్‌రెడ్డి, సురేందర్ రెడ్డి, పీడీలు ఎండి.షమీమ్‌అక్తర్, పి.సైదులు, మనోహరి, వెంకటయ్య, షాహిద్, వెంకట్‌రెడ్డి, రవీందర్, అరుణమ్మ, ఇందిరా, సావిత్రి, నాగలక్ష్మి, అనిల్, జోజి తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డీఎస్పీ రాజశేఖర్‌రాజు

న్యాయవాదులు విధుల బహిష్కరణ

మిర్యాలగూడ టౌన్ : మెడ్చల్ కోర్టులో న్యాయవాది బండారు సురేష్‌బాబు, నల్లగొండ కోర్టులో న్యాయవాది వడ్డేపల్లి వెంకటయ్యపై దాడులు చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి కోర్టు ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేతి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి అలుగుబెల్లి భూపతిరెడ్డి మాట్లాడుతూ న్యాయవాదులపై దాడులను నియంత్రించేందుకు ప్రభుత్వ న్యాయవాదుల సంరక్షణ చట్టాన్ని తీసుకురావాలని కోరారు. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎండి ఇబ్రహీం, డి.శ్రీనివాస్‌రావు, సుధాకర్‌రెడ్డి, కరణం లింగయ్య, ఎ.వెంకట్‌రెడ్డి, కిరణ్‌కుమార్, ఎల్లయ్య, కామేశ్వర్‌రెడ్డి, కిరణ్‌రెడ్డి, సతీష్, గూడూరు శ్రీనివాస్‌రావు, ప్రభాకర్, బి.వేణు, ప్రసాద్, అంజయ్య, సైదులు, మాడెం రాములు, వనం జగదీష్, రియాజుద్దీన్, రవి, శ్రీను, పుష్పలత, యాదయ్య, శ్రీకాంత్, గణేశ్, కృష్ణ, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ కోర్టు ఆవరణలో నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

మహిళలు ఆర్థిక పురోగతి సాధించాలి

దేవరకొండ: మెప్మా ద్వారా ఉపాధి పొందిన మహిళలు ఆర్థిక పురోగతి సాధించేలా కృషి చేయాలని దేవరకొండ మున్సిపల్ కమిషనర్ వై.సుదర్శన్ సూచించారు. మంగళవారం మెప్మా– పుర పాలక సంఘం ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్, ఎస్‌హెచ్‌జీ ప్రొడక్ట్స్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 4ఫుడ్ స్టాళ్లతో పాటు మరో 3 ఎస్‌హెచ్‌జీ ప్రొడక్ట్ స్టాళ్లు ఏర్పాటు చేశామన్నారు. దేవరకొండ పట్టణ ప్రజలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు స్టాళ్ల ద్వారా నాణ్యమైన ఆహారం అందించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ జ్యూట్ బ్యాగ్‌లను వినియోగించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాజు, శానిటరీ ఎస్‌ఐ సురిగి శంకర్, రాకేశ్, సక్యనాయక్, జగమంతు. తదితరులు పాల్గొన్నారు.



స్టాళ్లను ప్రారంభిస్తున్న కమిషనర్

వారోత్సవాలను జయప్రదం చేయాలి

దేవరకొండ: ఈనెల 11నుంచి 17వరకు సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం దేవరకొండ పట్టణంలోని పల్లా పర్వత్‌రెడ్డి భవన్‌లో నిర్వహించిన సీపీఐ మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. భూమి కోసం, భుక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను బీజేపీ వక్రీకరించే ప్రయత్నం చేస్తోందని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో యూరియా కొరత అత్యధికంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంపై కక్షగట్టి యూరియా ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. ఈ సమావేశంలో నాయకులు పల్లా దేవేందర్‌రెడ్డి, తూంబుచ్చిరెడ్డి, మైనొద్దీన్, కనకాచారి, సుదర్శన్‌రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, జయరాములు, అచ్చయ్య తదితరులున్నారు.



మాట్లాడుతున్న నర్సింహారెడ్డి

నానో ఎరువులతో రైతులకు లాభాలెన్నో

హాలియా : నానో యూరియా వాడేలా రైతులను ప్రోత్సహించాలని హాలియా ఏడీఏ సరిత వ్యవసాయ అధికారులకు సూచించారు. మంగళవారం హాలియా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నానో యూరియాపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. నానో యూరియా అనేది నానో టెక్నాలజీ సహాయంతో తయారు చేయబడిన ద్రవ రూపంలో ఉండే నత్రజని అని చెప్పారు. నానో యూరియా మొక్కలకు సమర్థవంతంగా నత్రజనిని అందిస్తుందని, పంట దిగుబడిని పెంచడంలో సహాయపడుతుందని తెలిపారు. వరి పంటకు నాటు వేసిన 20 నుంచి 25 రోజుల తర్వాత ఒకసారి ఎకరాకు 500 ఎంఎల్ నానో యూరియా పిచికారీ చేసుకోవాలని, అదే విధంగా 45 నుంచి 50 రోజుల తర్వాత ఒకసారి ఎకరాకు 500 ఎంఎల్ పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించారు. నానో యూరియా అన్ని మండలాల్లోని ఎరువుల దుకాణాల్లో అందుబాటులో ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఏఓ మునికృష్ణయ్య, రైతులు పాల్గొన్నారు.

నిత్యను ఆదుకోవాలని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శికి వినతి

మిర్యాలగూడ టౌన్ : మాడుగులపల్లి మండలం ఆగామోత్కూర్ గ్రామానికి చెందిన పున్న సాంబయ్య, ఆయన కుమారుడు శివమణి గణేష్ నిమజ్జనం రోజున కాలువలో పడి మృతి చెందారని, దీంతో సాంబయ్య కూతురు నిత్య అనాథ అయిందని, ఆమెను ఆదుకోవాలని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కోరారు. మంగళవారం లింగంగౌడ్ సచివాలయంలో సందీప్ కుమార్ సుల్తానియాకు వినతి పత్రం అందజేశారు. నిత్య ప్రస్తుతం బీసీ గురుకుల పాఠశాలలో 7వ తరగతి చదువుతుందని, చిన్నప్పుడే తల్లి మృతి చెందిందని, ఆ తర్వాత అన్న, తండ్రి చనిపోయారని వివరించారు. ఆయన వెంట గోదా రవీందర్, భూపతి నరేష్‌గౌడ్ తదితరులున్నారు.

మంత్రి కోమటిరెడ్డి దిష్టిబొమ్మ దహనం

దేవరకొండ : పట్టణంలోని బస్టాండ్ వద్ద మంగళవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్నాటి సురేష్ మాట్లాడారు. వినాయక నిమజ్జనం సందర్భంగా నల్లగొండలో జరిగిన సమావేశంలో మంత్రి వెంకట్‌రెడ్డి చేసిన రాజకీయ ప్రసంగంపై ప్రశ్నించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డిని అరెస్ట్ చేయడం సిగ్గు చేటు అని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ హిందువుల మనోభావాలను గౌరవించకుండా, గణేష్ ఉత్సవాల్లో ఆటంకాలు సృష్టించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వసుకుల సుధాకర్, బెజవాడ శేఖర్, గుండాల అంజయ్య, రవికుమార్, సహదేవుడు, నాగేంద్ర, బిక్కు, శంకర్, భాస్కర్, చండీశ్వర్, రమేష్, సైదులు పాల్గొన్నారు.



కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

జీపీఓల నియామకం

కొండమల్లేపల్లి : మండలంలోని గ్రామాలను ఆరు క్లస్టర్లుగా ఏర్పాటు చేసి గ్రామ పాలనాధికారులను నియమించినట్లు తహసీల్దార్ నరేందర్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. చెన్నారం, ఏపూరితండాకు బెల్లం అనిల్‌కుమార్, చింతకుంట్లకు తిరుమణి అయోధ్య, కొండమల్లేపల్లి, చిన్నఅడిశర్లపల్లి గ్రామాలకు వాకిటి మల్లయ్య, గుమ్మడవెల్లి, దోనియాలకు ధర్మపురం అనిత, కొల్‌ముంతలపహాడ్, గాజినగర్ గ్రామాలకు లావురి నాగమణి, పెండ్లిపాకల, అచ్చంపేట పట్టి, పేర్వాల, వర్ధమానిగూడెం, పకీర్‌పురం, చెన్నంనేనిపల్లి గ్రామాలకు మహమ్మద్ అబ్దుల్ హమీద్‌ను నియమించి నట్లు వివరించారు.